## ADVERTISEMENT FOR JOB OPPORTUNITY

Indira IT Pvt. Ltd. Invites applications to step into the role of Bench Sales Recruiter with this fulltime opportunity.

| Post | Max Age | Qualification |
|---|---|---|
| Bench sales Recruiter | 30 | B. Tech and M. Tech |

**Requirements:**

- Freshers and Experience
- Strong Communication Skills
- Able to work in Night shifts
- Working cooperatively with the team
- On-site role (No Remote)

**Walk in:**
**27th Dec 2023 - 6th Jan 2024**
**6:30 pm to 10:00 pm IST**

Office: H.No. 24/2/292- G 103,
MM Towers, Ramakrishna colony,
Hanumakonda, J6300298775
Email: tarun@intsystech.com



# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 166    శనివారం | 30 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




# మందేసి రోడ్డెక్కితే.. లోపలేసుడే!

## సెలబ్రేషన్స్‌పై పోలీస్ నజర్

| 12.30 వరకే న్యూ ఇయర్ వేడుకలు | ఈవెంట్లకు అనుమతులు తప్పనిసరి | మత్తు పదార్థాలపై ఉక్కుపాదం | డ్రంకెన్ డ్రైవ్‌లో చిక్కితే జరిమానాతో పాటు జైలు |
|---|---|---|---|





థర్టీ ఫస్ట్ నైట్ సెలబ్రేషన్స్ అంటేనే మందు.. విందు.. చిందు..! ఈ సరదా సమయంలో మత్తు తోడైతే మరింత మజా. ఈ గమ్మత్తైన అనుభూతి పొందేందుకు పలువురు ఆరాటపడుతుంటారు. ఎక్కడ మత్తు దొరుకుతుందో అక్కడికే వాళ్ల ప్రిఫరెన్స్. అది ఈవెంట్ అయినా.. హెూటల్ అయినా.. చివరకు అపార్ట్‌మెంట్లలో కిట్టీ పార్టీలయినా..! అయితే కొత్త సంవత్సర వేడుకలకు గ్రాండ్ వెల్ కం చెప్పేందుకు అంతా సిద్ధపడుతుంటే పోలీసులు మాత్రం శృతి మించితే దండన తప్పదంటూ హెచ్చరిస్తున్నారు. కొత్త ఏడాది సెలబ్రేషన్స్‌పై వారు నజర్ పెట్టారు. మాదక ద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఈవెంట్లకు అనుమతులు తప్పనిసరని, రాత్రి 12.30 గంటల వరకే వేడుకలను ముగించాలని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే 8712685257 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలంటూ సూచించారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

## ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

పలు దరఖాస్తు స్వీకరణ కేంద్రాల సందర్శన



2లో..



8 లో..

## ఎంపీ బరిలో మందకృష్ణ మాదిగ




8లో

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ములుగు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

# మందేసి రోడ్డెక్కితే.. లోపలేసుడే!



**సెలబ్రేషన్స్ పై పోలీస్ నజర్**

**12.30 వరకే న్యూ ఇయర్ వేడుకలు**

**ఈవెంట్లకు అనుమతులు తప్పనిసరి**

**మత్తు పదార్థాలపై ఉక్కుపాదం**

**డ్రంకెన్ డ్రైవ్ లో చిక్కితే జరిమానతో పాటు జైలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొత్త సంవత్సర వేడుకలకు గ్రాండ్ వెల్ కం చెప్పేందుకు అంతా సిద్ధమయ్యారు. కొందరు యువకులు ఇప్పటికే తమ ఎంజాయ్‌మెంట్ ను ప్రారంభించగా మరికొందరు ప్లాన్ వేసుకుంటున్నారు. పాత జ్ఞాపకాలను చెరపేసి కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నారు. అందుకు తగినట్లుగా ఎలా ఎంజాయ్ చేయాలి.. ఎక్కడ ప్రోగ్రామ్ పెట్టుకోవాలన్న ఆలోచనల్లో మునిగితేలుతున్నారు. తమ వయసుకు తగ్గట్టుగా పార్టీలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే వైన్ షాపులు ఫుల్ స్టాక్ తో సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వంకూడా వైన్ షాపులకు అర్థరాత్రి 12గంటల వరకు, బార్ లకు రాత్రి ఒంటి గంట వరకు ఓపెన్ చేసుకునేలా అనుమతులు మంజూరు చేశారు. అయితే పోలీసులు మాత్రం ట్రాఫిక్ వయలేన్స్, డ్రంకెన్ డ్రైవ్, ఘర్షణలు, పబ్లిక్ ప్లేస్‌లో న్యూసెన్స్ వంటి అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నారు.

## అశ్లీలకు అనుమతి లేదు..

నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజలకు సూచించారు. ఈవెంట్లు, సంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులు తప్పని సరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలంటూ ఆదేశించారు. వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదన్నారు. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వేడుకలను ఆర్థరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలన్నారు.



## ముమ్మర తనిఖీలు..

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించేందుకు సిద్ధపడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని వారికి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలంటున్నారు. యువకలు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నారు. ట్రై సిటీతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం తాగి డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 185 ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేస్తామని హెచ్చరించారు. మొదటి సారి పట్టుబడితే రూ.10వేల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష, రెండో సారి పట్టుబడితే రూ.15 వేలు జరిమానా లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతోందంటున్నారు. అంతేగాక, మొదటి సారి ఉల్లంఘనకు డ్రైవింగ్ లైసెన్స్ ను మూడు నెలలు రద్దు, రెండో సారి ఉల్లంఘిస్తే శాశ్వతంగా రద్దు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామంటున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఆంక్షలను అతిక్రమిస్తే వెంటనే 8712685257 నెంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## డ్రగ్స్ పై ఫోకస్..

న్యూ ఇయర్ వేడుకలను టార్గెట్ చేసుకుని భారీ స్థాయిలో డ్రగ్స్ విక్రయించేందుకు ముఠాలు నగరానికి చేరుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డ్రగ్ కదలికలపై నిఘా పెంచారు. డ్రగ్స్ తరలించే అన్ని మార్గాలపైనా పోలీసులు దృష్టి సారించారు. డ్రగ్స్ ఎవరు వినియోగించినా.. విక్రయించినా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరిస్తున్నారు. డ్రగ్స్ వినియోగించిన వారికి కనీసం పది సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని చెబుతున్నారు. కాదు..కూడదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటున్నారు. ఇప్పటికే నగరంలో డ్రగ్స్ విక్రయించే ప్రాంతాలపై పోలీసులు దృష్టి సారించారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేవారు జాగరూకతతో వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. లేకుంటే కేసుల పాలు కాక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# ప్రతీ దరఖాస్తును స్వీకరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**నగర పరిధిలోని పలు దరఖాస్తు స్వీకరణ కేంద్రాల సందర్శన**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలు అందించే ప్రతీ దరఖాస్తును స్వీకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 20వ డివిజన్ కాశిబుగ్గలోని బీఎన్ రావు కమ్యూనిటీ హాల్, 21 డివిజన్ లోతుకుంటలోని కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతున్నదన్నారు. అభయ హస్తం ఆరు గ్యారంటీలతో పాటుగా వివిధ సాధారణ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించి నమోదు చేసుకోవాలని, ప్రతి కేంద్రంలో దరఖాస్తుల పంపిణీలో కొరత లేకుండా చూడాలన్నారు. బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ దరఖాస్తు ఫారాలను సమర్పించే వాటిని కూడా స్వీకరించాలని, దరఖాస్తులు స్వీకరించే క్రమంలో ప్రజలకు ఎదురయ్యే అనుమానాలను నివృత్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొహమ్మద్ ఫురా?న్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ నోడల్ అధికారి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్ డీఓ వాసుచంద్ర, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, తహశీల్దార్ ఇక్బాల్, వార్డు నోడల్ అధికారి సుష్మ, టీపీఓ బషీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీరామ అక్షింతల శోభాయాత్ర

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ పూజిత అక్షింతల శోభాయాత్రను శనివారం రెడ్డి కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి కృష్ణ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు నిర్వహించారు. శ్రీరామ భక్తులు, మహిళలు, పెద్దలు, పిల్లలు, మేల తాళాలతో, డప్పు సప్పుళ్ళతో, భజన సంకీర్తనలతో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో పూజారులు కె.శ్రీనివాస్, హరీష్ కుమార్ లతో పాటు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, కృష్ణ కాలనీ గుడి చైర్మెన్ తుల శ్రవణ్, కాలనీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు, గుళ్లపెల్లి సదానందం, నక్క రాజయ్య, మార్క సునీల్, రమణాచారి, విక్రమ్ కుమార్, వేణుగోపాలచారి, రాజేందర్, నరసింహ రెడ్డి, కడారి భూలక్ష్మి, కృష్ణ కాలని, యాదవనగర్, జ్యోతిబాఫూలే నగర్, లోటస్ కాలనిలనుంచి సుమారుగా 150 మంది రామభక్తులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పాలన సాగిస్తాం

## ధన్వాడ గ్రామ సభలో మంత్రి శ్రీధర్ బాబు



**వరంగల్ వాయిస్, కాటారం :** పారదర్శకంగా నీతివంతమైన పాలన సాగిస్తామని రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం స్వగ్రామమైన ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రాతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేద ప్రజల్లో తాము కోరుకున్న పరిపాలన జరుగుతుందని ఆశించినప్పటికీ, గత భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వ పాలనలో జరగలేదని, దాంతో ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలందరూ ఆకాంక్షించి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపొందించారని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. పేద ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కోసం ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటై నేటికీ 21రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయాన్ని కల్పించామని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. మిగతా 5 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందించాలనే సదాశయంతో ఈనెల 28నుంచి వచ్చే నెల ఆరో తారీకు వరకు గ్రామ సభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కుటుంబ పరమైన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ ఆశిస్తుందని అన్నారు. గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కార్యాచరణను చేపట్టిందని తెలిపారు. అవినీతి రహిత పరిపాలన అందించాలని, క్రింది స్థాయి సిబ్బంది నుంచి మొదలుకొని జిల్లా కలెక్టరేట్ల వరకు అధికారులు నీతివంతంగా, జవాబుదారీతనంగా పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. గత ప్రభుత్వంలో తూతూ మంత్రంగా కొనసాగినట్లుగా అధికారులు వ్యవహరించవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలిగించినట్లయితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు సామరస్య పూర్వకంగా మర్యాదపూర్వకంగా ప్రజలతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సమస్యలను వివరించి దరఖాస్తులను సమర్పించాలని కోరారు. గ్రామ సభల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పారదర్శక జవాబుదారీతనంతో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు పంతకాని సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్, పంచాయతీరాజ్ డీఈ సాయిలు, ఏఈ అశోక్, ఆర్ డబ్ల్యూఎస్ రాజశేఖర్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి పోలీసులు గౌరవ వందనం చేశారు. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్ రావు, ఎస్ఐలు అభినవ్, ప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

## అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో అత్యంత వైభవంగా, కనుల పండుగగా అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చనతో పాటు అభిషేక కార్యక్రమం జరిగింది. వరంగల్ ఎం.జీ.ఎం రోడ్డులోని వాసవి మాత పరపతి సంఘం అధ్యక్షుడు యిరుకుళ్ల రమేష్ నివాసం కొత్తవాడలో కుటుంబ సభ్యులతో కలిసి పోలా ఉమా మహేశ్వర్ గురు స్వామిచే అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన తో అభిషేకం పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యిరుకుళ్ల రమేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి లక్ష పుష్పార్చన అభిషేకానికి విచ్చేసిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు, బంధుమిత్రులకు, పోలా ఉమా మహేశ్వర్ గురు స్వామికి ధన్యవాదములు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని వావిలాల గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకురాలు నాలం వెంకటమ్మ మరణించగా ఆమె కుటుంబ సభ్యులను తెలంగాణ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట జిల్లా ఇంచార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చందు రాజు, ఎంపీటీసీ పాపారావు, శివ, శ్రీకాంత్, గడ్డం అశోక్ , వెనమల అజయ్, సురేందర్, చీకటి కిరణ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభయ హస్తంలో ఉద్యమకారుల దరఖాస్తు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** అభయ హస్తం కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో ఎంపీడీవో, ఎంపీవో ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో అభయ హస్తం దరఖాస్తు చేశారు. ఫామ్ ఏ 5నింపి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడంతో పాటు ఉద్యమంలో భాగంగా సకల జనుల సమ్మెలో ఆర్టీసీ బస్సు దాడి ధ్వంసం కేసులో అప్పటి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల వివరాలు 147, 341, 307, 353, 427, 491,సెక్షన్ 3 ఆఫ్ పీడీపీ సుమారుగా 12 కేసులు బనాయించారని అందులో నమోదు చేశారు. వరంగల్ సెంట్రల్ జైల్లో 11 రోజులు జైలు జీవితం గడిపామని కట్రాల గ్రామ సర్పంచ్ సంపత్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జడ సతీష్, పత్రికా విలేఖరి బుర్ర వెంకటరమణ దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

## ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజా పాలనా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పరకాల మున్సిపల్ 11వ వార్డులోని స్థానిక అంబేడ్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ శేషు, సంబందించిన అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎంకు వినతి పత్రం అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సంఖ్య చాలా ఎక్కువగా ఉందని, వారికి సమయానికి బస్సులు రాక, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. కళాశాలల ముందు బస్సు నిలపడం లేదని, విద్యార్థులకు ప్రత్యేకంగా బస్సులు కేటాయించాలని కోరారు. అదే విధంగా బస్సులలో కెపాసిటీకి మించి ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక బస్సులు కేటాయించాలని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్ఎంను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్, కార్యకర్తలు శ్రీనివాస్, వంశీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి



**వరంగల్ వాయిస్, ఖిల్లా వరంగల్ :** ఖిల్లా వరంగల్ పడమర కోట అర్బన్ హెల్త్ సెంటర్ నుంచి గంగదేవి గండి వరకు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ పరిశీలించి నాణ్యత పాటించాలని అన్నారు. అలాగే ఈ రోడ్డు వల్లన తూర్పు కోటకు, పడమర కోటకు అలాగే రింగ్ రోడ్డుకు అనుసంధానంగా అందరికి సౌకర్యంగా ఉంటుందని, గత 5సంవత్సరాల ప్రజల ఆకాంక్ష నిరవేరుతుందని అన్నారు. అభివృద్ధి పనులను కొనసాగించేందుకు నూతన ప్రభుత్వం ముందుకు సాగాలని, గత ప్రభుత్వంలో అనుమతులు పొందిన డివిజన్ పరిధిలోని రూ. 6కోట్ల పనులను కొనసాగించేందుకు సహకరించాలని కోరారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

**వరంగల్ వాయిస్, శంభునిపేట :** గిరిప్రసాద్ నగర్ వాసి సొగాల ఏడుకొండలు భార్య సోగాల మరియమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాలనీ అధ్యక్షుడు ఎండీ ఉల్ఫాత్ ఆధ్వర్యంలో రూ. 5వేలు ఆర్థిక సహకారం స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించడం జరిగింది. కాలనీ అధ్యక్షుడు ఎండీ ఉల్ఫాత్, నాయకులు మద్దెల శ్రీనివాస్, వేల్పుల సతీష్, ఈద అరుణ, రబ్బానీ, బషీర్, వీరమళ్ల రంజిత్, రంజాన్, నరేష్ పాల్గొన్నారు.

## శ్రీ అయోధ్య రామ అక్షింతలు వితరణ



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** జనవరి 22న శ్రీ అయోధ్య రామ మందిరంలోని శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగనుంది. ఈ కార్యక్రమానికి గాను దేశవ్యాప్తంగా అక్షింతల వితరణ కార్యక్రమంలో భాగంగా పెంచికలపేట, కేశవాపూర్ గ్రామాలకు అక్షింతల వితరణ కార్యక్రమం జరిగింది. శ్రీరాముడిని, పవిత్రమైన శ్రీరాములవారి అక్షింతలు పల్లకిలో ఉంచి డీజే పాటలతో, కోలాటం ఆటలతో ఊరేగింపుగా గ్రామంలో అన్ని వీధులు తిరిగారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ పెద్దలు, జిల్లా ప్రముఖులు ఓదెల చంద్రమౌళి మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే అందరి కల ఆ అయోధ్య రామ మందిరమని, ఈ అయోధ్య రామ మందిరం కోసం ప్రపంచం వేయి కళ్లతో ఎదురుచూస్తుందని, ప్రపంచం సుఖశాంతులతో ఉండాలంటే ఈ రామ మందిర భవన నిర్మాణాన్ని కట్టి తీరాల్సిందేనన్నారు. ఈ విధంగా యావత్ ప్రపంచ లోక కళ్యాణార్థమే ఈ శ్రీరాముని అయోధ్య రామ మందిరమని వివరించారు. ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి, అల్లి మహేందర్ లు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం అక్షింతలు మా గ్రామానికి చేరుకోవడం మాకెంతో శుభప్రదమన్నారు. దీన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పల్లకిలో డీజే పాటలతో, కోలాటం ఆటలతో ఊరేగింపుగా గ్రామంలోని అన్ని వీధులు తిరిగిన తర్వాత అక్షింతలను శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉంచామని, ఇది ఎంతో గర్వకారణమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి కోరే లలిత, ఆత్మకూరు మండలం అక్షింతల ప్రముఖ శ్రీ టింగిలికారి సత్యనారాయణ, నాగ బండి ప్రసాద్, ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి, అల్లె మహేందర్, హిందు బంధువులు, రామ భక్తులు మంగ మొగిలి, అన్న కృష్ణ, బోల్లికొండ వెంకటేశ్వర్లు, మంగ రాజు, తాటిపర్తి కమలాకర్ రావు, ముదిగిరి మొగిలి, జిల్లపెల్లి సదానందం, మంగ మల్లికార్జున్, కందకట్ల సదానందం, జూలూరి మణిదీప్, కామగాని కిరణ్, కామగాని సులోచన, కోలాట బృందం సభ్యులు, భజన మండలి బృందం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యం

## ప్రజా పాలనకు విశేష స్పందన
## ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం
## స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఇందిర



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** రాష్ట్రంలో సుస్థిరత పాలన అందిస్తూ , అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా అన్నారు. శనివారం రఘునాథపల్లి మండలం పురం గ్రామంలో పర్యటించి గ్రామపంచాయతీ వద్ద నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 15రోజుల్లోనే రెండు పథకాలను అమలు చేసి, నాలుగు పథకాలను అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తూ ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. గత పాలకులు వాళ్ల కార్యకర్తల లబ్ధికోసం పనిచేశారని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. త్వరలోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు ముందుకు ప్రభుత్వ వస్తుందని ఆమె వివరించారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీ నాయకులు ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గ చూపుతున్నారని అందులో భాగంగానే అశ్వరావు పల్లి గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్, బీఆర్ఎస్ మండల నాయకులు నిమ్మ కృష్ణారెడ్డి ఇందిర నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోకసభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపుతామని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్, చంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, క్రాంతికుమార్, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులివ్వాలి

## జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** తొమ్మిదేళ్లు అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్ట నష్టాలు ఎదుర్కొని అహర్నిశలు కృషి చేశామని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులతో పాటు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించి యూత్ కాంగ్రెస్ నాయకులను ఆదుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పార్టీ అరాచకాలు, ఆగడాలు తట్టుకొని, ఎన్నో తపుడు కేసులు బనాయించిన కానీ వాటిని ఎదుర్కొని పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన యూత్ కాంగ్రెస్ నాయకులకి రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవిలో యువతకు సముచితమైన స్థానం కల్పించి యువతను ప్రోత్సహించాలని కోరారు.

# ఘనంగా శ్రీ రమణ భార్గవన్ జయంతి

## ట్రస్ట్ తరఫున దుప్పట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, ఆరేపల్లి :** సాయం అడిగిన వారికి సాయం చేయడమే పరమావధని, అది దైవ ప్రార్ధనల కంటే ఎంతో పవిత్రమని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ అన్నారు. సృష్టిలో ప్రతి జీవుడికి కష్టాలు వస్తాయని, దాంట్లో ఇబ్బంది పడే వాళ్లకు కొంచెం సాయం చేయడం వల్ల మనకు కోరిన కోరికలు నెరవేరడానికి హేతువుతుందని ఆయన తెలిపారు. ఎంజీఎంలోని పిల్లల వార్డులో చలితో బాధపడుతున్న దాదాపు 150 మంది చిన్నారులకు శనివారం ట్రస్ట్ తరఫున ఉచితంగా బ్లాంకెట్లు పంచిపెట్టారు. ట్రస్ట్ తరఫున వరంగల్ ప్రాంతంలోని ఎవరికైనా ఎలాంటి సాయం కావాల్సిన ట్రస్ట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, దానికి తమ శక్తి మేరకు తప్పక సాయం చేయగలమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మరో ట్రస్టీ బండారు సాయి నారాయణ మాట్లాడుతూ రాత్రిపూట దుప్పట్లను పేదలు, యాచకులకు ఇస్తున్నామని, నిరుపేదలకు సాయం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సుమారు ఐదు వందలు బ్లాంకెట్లను ట్రస్ట్ తరఫున పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు మాదారపు సదాశివుడు, ఉమాశంకర్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై గ్రామ సభ




**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామంలో ఆరు గ్యారంటీల అమలు “ప్రజా పాలన”లో భాగంగా గ్రామంలో సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. “ప్రజా పాలన” నోడల్ అధికారి రాంరెడ్డి, బీసీ వెల్ఫేర్ పీడీ తొలుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించారు. అనంతరం ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు 12 కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలచే అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీఓ భాస్కర్, విద్యుత్ ఏఈ సత్యనారాయణ, పీఆర్ ఏఈ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి సుమలత, పరకాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, డీసీసీ చేనేత సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, గ్రామ ఉపసర్పంచ్ కోసరి రాజు, గ్రామ వార్డు సభ్యులు ఎలమంచ రమా-రాజిరెడ్డి, బొజ్జం స్వామి, ఈర్ల సరిత అశోక్, మాచవేన హైమ-రవి, కోఆప్షన్ మెంబర్ బొజ్జం తిరుపతి, అల్లే రాంకొమురు తదితరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి




**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ టి.శేషంజన్ స్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో పరకాల పట్టణంలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, రైతులు, రైతు కూలీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత, టీపీఎస్ ఖురేష్, ఆర్ఐ శివ, ఏవో శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ చేరాలు, వార్డు ఆఫీసర్ కంది శిరీష, ఆర్పీ షీలా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ కమిటీ నియామకం



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని వివిధ గ్రామాలు వెల్లంపల్లి, పోచారం, కామారెడ్డి పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఎస్సీ సెల్ నూతన కమిటీని రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరగిరి ప్రీతం, హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు పరకాల మండల ఎస్సీ డిపార్ట్ మెంట్ చైర్మన్ బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన కమిటీలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఒక వెన్నెముకల ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే మూలాధారం అని, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా అందరం దళిత అభ్యున్నతి కోసం ఎన్నికల మేనిఫెస్టో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత సామాజిక వర్గానికి అందరికీ అందేలా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ కృషి చేయాలని బొమ్మకంటి చంద్రమౌళి సూచించారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్యానికి పథకాలే కాదు, ఇతర సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేయాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత జీవన్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నలుబోల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి రవి, ఆదిరెడ్డి, మచ్చ మహేందర్, సూర్యం, డబ్బా రాజయ్య, కునుకుంట్ల రవీందర్, మారయ్య, తిరుపతి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**వరంగల్ వాయిస్, కాటారం :** స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాటారంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొట్టే సతీష్, కడారి విక్రమ్, ఆదిత్య రావు, పున్నం సతీష్, పవన్, బన్నీ, బబ్బులు, సుమన్, హైమద్, సిఆర్పిఎఫ్ జవాన్ మనోహర్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, నరసయ్య, రాములు, గీత స్వచ్ఛంద సంస్థ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను చదువుకునే విద్యార్థుల సమక్షంలో జరుపుకోవాలని, వారిని ప్రోత్సహించే కార్యక్రమాలను చేపట్టాలని, అందుకు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడిన యువతీ యువకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా చిరుధాన్యాల చెఫ్ డే



**వరంగల్ వాయిస్, కాజీపేట :** సోమిడీలోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్‌లో చిరుధాన్యాలతో చెఫ్ డే' కార్యక్రమాన్ని శనివారం తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ చిరుధాన్యాలు ప్రాచీన కాలం నుంచి మానవ పరిణామ క్రమంలో ప్రముఖ పాత్ర పోషించాయని తెలిపారు. విటమిన్ బి12, బి17, బి6, పీచు పదార్థాలు కలిగి ఉంటాయని, కాబట్టి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా ఎదిగే వయసున్న పిల్లలకు చిరుధాన్యాలు అందించడం వల్ల పోషక ఆహార లోపం తొలగించటంతో పాటు శారీశక ఎదుగుదల వేగంగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు బియ్యంతో వండిన అన్నాన్ని కొంత తగ్గించి, కొంతమేర చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రలను కోరారు. ఇలాంటి వినూత్న, ఆరోగ్యవంతమైన కార్యక్రమాన్ని ఇంత విజయవంతమవడంలో సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 27 చిరుధాన్యాలతో, 86ఃరకాల వంటకాలను తయారు చేశారు. పాఠశాల డైరెక్టర్స్ డాక్టర్ వంశీ, చైతన్య, ప్రిన్సిపల్ డాక్టర్ వేలు, కోఆర్డినేటర్ ఆఫ్జలున్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, పీఈటీ రాకేశ్, యామిని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫార్మసిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

## రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్టుల అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యవర్గ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందకట్ల శరత్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైందని, త్వరలోనే ఫార్మసిస్టులను ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చేందుకు హెల్త్ మినిస్టర్ తో మాట్లాడతానని తెలిపారు. ప్రతి ఫార్మసిస్టుకు అతని సర్వీసులో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇప్పించుటకు కృషి చేస్తానని, రాబోయే పిఆర్సి లో ఫార్మసిస్టులకు మంచి వేతనాలు రావడానికి మంచి రెప్రజెంటేషన్ తయారు చేస్తామన్నారు. అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఫార్మసిస్టులందరిని రెగ్యులర్ చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఫార్మసిస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయుటకు ప్రయత్నిస్తానని, తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ చట్టాలు అమలు చేయుటకు ముఖ్యమంత్రితో కూడా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందగట్ల శరత్ బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం జనవరి మొదటి వారంలో అన్ని జిల్లాలలో అధికారులు, మంత్రులచే ఫార్మసిస్టుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వరంగల్ సెంట్రల్ డ్రగ్స్ స్టోర్స్ ఫార్మసిస్ట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పు భాస్కర్ రావు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించుటకు తన వంతుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా ఫార్మసీ సూపర్ వైజర్ వి.పద్మజాదేవి, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.సత్యం, శ్రీదేవి, ఝాన్సీ, సతీష్ సృజన, సుధారాణి, సరళ రాణి, రమేష్, సూరయ్య, అనిల్ కుమార్, జ్యోత్స్న, దీప్తి, అంజి, స్వరూప, శ్వేత, రంగారావు, రాకేష్, సతీష్, అనిత పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా అచ్చ సుదర్శన్




**వరంగల్ వాయిస్, నడికూడ :** పీఆర్ టీయూ నడికూడ మండల శాఖ అత్యవసర సర్వసభ్య సమావేశం శనివారం ప్రాథమికోన్నత పాఠశాల చౌటుపర్తిలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పీఆర్ టీయూ టీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్ టీయూ ధ్యేయమని, త్వరలో మంచి పీఆర్సీని ఇప్పించడానికి కృషి చేస్తుందని, కోర్టు సమస్యలు తీరిన తర్వాత బదిలీల ప్రక్రియ చేపడుతుందన్నారు. అదేవిధంగా ఉన్నతి, తొలి మెట్టు, లక్ష్య కార్యక్రమాలను రద్దు పరచాలని కోరారు. ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పీఆర్టీయూ అని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని తెలపారు. ముఖ్యంగా పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని, ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్నటువంటి మండల, జిల్లా విద్యాధికారుల, ఉప విద్యాధికారుల పోస్టులను భర్తీ చేసి పర్యవేక్షణను పటిష్టం చేసే విధంగా చర్యలు తీసుకుని విద్యారంగాన్ని గాడిలో పెట్టాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ బిల్లును కూడా వెంటనే పడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కూల్ అసిస్టెంట్ గా బదిలీ కాబడిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. అనంతరం మండల శాఖ లో ఏర్పడిన ఖాళీలలో మండల శాఖ అధ్యక్షుడిగా అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా కటుకోజ్వల సతీష్ ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అచ్చ సుదర్శన్, కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డికి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు కు, జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతి రెడ్డికి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నందికొండ రఘోత్తంరెడ్డి, పరకాల మండల శాఖ అధ్యక్షుడు మోడెం రాజేందర్ బాబు, ప్రధాన కార్యదర్శి గోళ్ల రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథం, నడికూడ మండల శాఖ మాజీ అధ్యక్షుడు గౌరిశెట్టి శ్రీధర్, యూపీఎస్ చౌటుపర్తి ప్రధానోపాధ్యాయులు దొమ్మటి భద్రయ్య, మామునూరి కోటేశ్వర్, లావుడియా శివ చేతన్, మాలోతు పూల్ సింగ్, విశ్వేశ్వర్, మామునూరు రాజన్న, చాడా రమాదేవి, మారేపల్లి రమేష్ బాబు, జిల్లెల్ల కుమారస్వామి, జగదీశ్వర్, తాబేటి యుగంధర్, మేకల రాములు, రేఖా దేవి, మనోరమ, గూడెం చంద్రయ్య, అశోకు, లింగమూర్తి, బాలాజీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు నాయకత్వంలో 27వ డివిజన్ లోని స్టేషన్ రోడ్డులోని బాబూజీ కమ్యూనిటీ హాల్ లో ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ మూడవరోజు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొండా దంపతుల నాయకత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలను పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో వారు కృత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్ కుమార్ గంగపుత్రకు అభినందనలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గంగపుత్ర ముద్దు బిడ్డ పాక రాజ్ కుమార్ గంగపుత్ర రైల్వేలో లోకో పైలట్‌గా విధి నిర్వహణలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ భారతీష్ కుమార్ నుంచి రైల్ సేవ పురస్కార్ అందుకున్న సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాజ్ కుమార్ గంగపుత్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు కైవసం చేసుకోని గంగపుత్ర యువతకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఉన్నత స్థానానికి ఎదిగి గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# కవితకు స్వాగతం పలికిన అరూరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మేడారం సమ్మక్క- సారలమ్మను దర్శించుకోవడానికి విచ్చేసిన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పూల మొక్కతో స్వాగతం పలికారు.

# బీమా చెక్కు అందజేత



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రాచర్ల ప్రభాకర్ భార్య సంధ్య రైలు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాయంపేట శాఖలో పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కింద ఆమెకు రూ.20 లక్షలు మంజూరు కాగా, ఈ క్లైమ్ చెక్కును శనివారం ఆమె కూతురుకు బ్రాంచ్ మేనేజర్ సీహెచ్.చక్రధర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బీఐ ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ మినిమం రూ.100, మాక్సిమం రూ.1000 బీమా ప్రీమియం చెల్లిస్తే, ప్రమాదవశాత్తు ఖాతాదారుడికి మరణం సంభవిస్తే రూ. 100కు రెండు లక్షలు, 1000కి రూ.20 లక్షలు క్లెయిమ్ అందజేయబడి కుటుంబానికి కొండంత భరోసా ఇస్తుందన్నారు. బ్యాంకు ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి భరోసా ఇవ్వాలని కోరారు. క్యాష్ ఆఫీసర్ కిషోర్, క్యాషియర్‌లు ప్రణయ్, మనోజ్ కుమార్, ఎఫ్ఓఎస్ ఎండీ అక్బర్ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, శాయంపేట :** వచ్చే 2024-25 సంవత్సరం లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి శనివారం తెలిపారు. ఇందు కోసం విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2023-24 సంవత్సరంలో నాలుగో తరగతి చదివి ఉండాలని, విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారని అర్హులైన అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలో ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా సీటు కేటాయిస్తారని తెలిపారు. జనవరి 6వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంట్రన్స్ ఎగ్జామ్ ఫిబ్రవరి 11 న నిర్వహిస్తారని, పూర్తి వివరాలు వెబ్ సైట్ లో చూసుకోవాలని తెలియజేశారు.

# వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 60సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల ద్వారా బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.టి.మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తాహెర్ మసూద్, డాక్టర్ పెసరు నితిన్ చందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, శ్రీకాంత్, సాగర్, అనిల్, నరిసంహ చారి, పోశాలు, గ్రామస్తులు, వృద్ధులు పాల్గొన్నారు.

# ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బిట్స్ అస్మాక హైస్కూల్ లో శనివారం ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జి.రాజేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన సంవత్సరం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ఉపాధి చూపించాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న రవాణా రంగ కార్మికులు ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంతో రోడ్డున పడ్డారని, వారికి ప్రత్యామ్మాయ మార్గాలు చూపాలని హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆటో కార్మికులు అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ(ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్)జిల్లా అధ్యక్షుడు గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై 50లక్షల మంది రవాణా రంగ కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని వారికి ఉపాధి చూపించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు రూ.10 లక్షలు ఇవ్వాలని, వేల రూపాయల ఫైనాన్స్ లతో వివిధ రకాల వాహనాలు తీసుకొచ్చిన కార్మికులు వాటిని నడపలేక, ఆటో ఫైనాన్స్ కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.12000 చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా



కార్మికుల పొట్ట గొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యూనియన్లతో చర్చలు జరిపి సమస్యకు ముగింపు పలకాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి బొల్లారం సంపత్ , గడ్డమీది దేవేందర్, ఇమిడి సుధాకర్, గోపరాజు యాకయ్య, జన్ను రవి, పోషన్న, సాంబరాజు, రాజు, శ్రీను, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టంపై అవగాహన




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** లష్కర్ బజార్ లోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ పిల్లలకు శనివారం ది నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ చలి ఎక్కువగా ఉండటంతో పిల్లలు ఇబ్బంది పడకూడదని దుప్పట్లు ఏర్పాటు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ ఉండే పిల్లలు అంతా పేద, అనాథ పిల్లలు అని అన్నారు, పిల్లలు బాగా చదువు కోవాలని, క్రమశిక్షణతో పాటు మంచి నడవడికతతో ఒక లక్ష్యం పెట్టుకొని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు కోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు, టీచర్స్, సిబ్బందికి వినియోగదారుల చట్టం గురించి అనితా రెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి చట్టంపై అవగాహన ఉండాలని తెలిపారు. పిల్లలు చిన్నతనం నుంచే వినియోగదారపు మెలకువలు నేర్చుకోవాలని చెప్పారు. వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే ఎంత చిన్న వస్తువులను కొన్నా రశీదు తీసుకోవాలని, పెద్ద వస్తువులకు రశీదుతో పాటు గ్యారంటీ కార్డు, వారంటీ కార్డు తీసుకొవాలని, అప్పుడే మనం ఏ విధంగా మోసపోయినా వినియోగదారుల కోర్టులో కేసు వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రెసిడెన్షియల్ హాస్టల్ ఇంచార్జి దీప, శీనివాస్, ప్రసన్న కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యం ఏర్పరుచుకుని దానిని సాధించే దిశగా ముందడుగు వేయాలని సీఐ సత్యనారాయణ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట హై స్కూల్ లో పాఠశాల కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్చరల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని, వారు పడుతున్న కష్టాన్ని పిల్లలు గుర్తించి ఉత్తమంగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. తల్లిదండ్రుల శ్రమకు తగిన గుర్తింపునివ్వాలని పేర్కొన్నారు. చదువుకుంటున్న పాఠశాలకు, పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.ఆర్యభట్ట పాఠశాల నిర్వాహకులు విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు దూలం శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితం జీవించడానికే..

### ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ పరికిపండ్ల అశోక్




**వరంగల్ వాయిస్, కేయూ :** జీవితం జీవించడానికేనని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలో జరుగుతున్న ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ఆవరణలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకుడు దాసు సురేష్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28మందిని కాపాడటం అభినందనీయమని అన్నారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చినా ఎదిరిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, ప్రముఖ సామాజికవేత్త చిలువేరు శంకర్, బీహార్ లోని పాట్నా యూనివర్సిటీ చరిత్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ సతీష్, కర్ణాటకలో నిధార్వాడ్ యూనివర్సిటీ హిస్టరీ విభాగ ఆచార్యులు జనార్దన్ జి, గంజి శ్రీనివాస్, సీతా వైద్యం కిషోర్, నామాల శ్రీనివాస్, డా రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్‌లో అప్లికేషన్ల స్వీకరణ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 19వ డివిజన్ లో శనివారం రాష్ట్ర తెలంగాణ మంత్రి కొండా సురేఖ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో ప్రజాపాలనకు సంబంధించిన అప్లికేషన్ల ఫారాలను స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాల కింద ప్రజలను అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూచన రవీందర్, వెంకన్న, శేషు, ప్రశాంత్, దుగ్గాల రాము, పాలకుర్తి హరి, జంగం ప్రభాకర్, రాజేష్, డివిజన్ ప్రజా పాలన ఇంచార్జి లవన్ కుమార్, ఆర్పీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

### అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ -9 బృందాలు దాడులు నిర్వహించి ఆపరేషన్ స్మైల్-40, అపరేషన్ ముస్కాన్ 9-31 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించారని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ప్రకటనలో తెలిపారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఈ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండుసార్లు జనవరి 1098 నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం అపరేషన్ స్మైల్ -9 40,ఆపరేషన్ ముస్కాన్ -9 31 మొత్తం 71మంది బాల కార్మికులకు విముక్తి కల్పించడం జరిగింది. ఇందులో 10 మంది అమ్మాయిలు ఉండగా 61 మంది బాలురు ఉన్నారు. సీసీఎస్ డీఎస్పీ మోహన్ నేతృత్వంలో ఆపరేషన్ ముస్కాన్ 9 (2)బృందాలు మహబూబాబాద్, తొర్రూరు సబ్ డివిజన్ లో బాల కార్మికులను గుర్తించి పట్టుకున్న వారిని సీడబ్ల్యూసీ, డీసీపీఓ వారికి అప్పగించడం జరిగింది. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై 46కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా అయ్యప్ప పూజ




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గురుస్వామి సామల భిక్షపతి 25వ స్వామి మాల ధారణ సందర్భంగా శనివారం నారికేలి అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పూజను వేదమంత్రాలు మధ్య గణపతి కుమారస్వామి, లక్ష్మీదేవి, అయ్యప్ప స్వామి అష్టోత్తరాలు, శరణు ఘోషతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప పూజ అనంతరం స్వాములు, భక్తులకు మహా అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, వలపదాసు చంద్రమౌళి, సామల రవీందర్, బొల్లపల్లి సదానందం, మార్త సుమన్, గట్టు కిషన్, బాసాని మల్లికార్జున, కొప్పుల శ్రీధర్ రెడ్డి, గోరంట్ల ప్రశాంత్, ప్రదీప్, ప్రవీణ్, బాలకృష్ణ, వంశీ, వినుకొండ రాజ్ కుమార్, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి అన్నారు. శనివారం మెడికేర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న పైప్ లైన్ 300 హండ్రెడ్ డయా పీవీసీ పైప్ లైన్ డామేజ్ జరగడం వల్ల త్వరితగతిన పనులు ప్రారంభించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. త్వరితగతన పనులను పూర్తి చేసి ప్రజలకు నీరందించాలని అన్నారు. రానున్న ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని తొర్రూరు పట్టణ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, మహేందర్, నరసయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమీర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్



### 3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు

బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరే ని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷–లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిష్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది. ఆ తర్వాత వారి ప్రేమను పెద్దవాళ్లకి తెలియజేయడం.. ఇరు ఫ్యామిలీ మెంబర్స్ వారి పెళ్లికి అంగీకరించడం వంటివి చకచకా జరిగిపోయాయి.



# అభిమానులే నా హృదయ స్పందన

దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది. 'అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక స్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని నయనతార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది.



# రెండేళ్ల కష్టమే .. మా డెవిల్

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు. మా ఆర్ట్ డైరెక్టర్ గాంధీగారు ఎక్సలెంట్ సెట్ వేశారు. మా కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ చాలా రీసెర్చ్ చేసి కాస్ట్యూమ్స్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. ప్రతీ సీన్ కొత్తగా అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే షఫీగారు చాలా ముఖ్యమైన పాత్రలో నటించారు. ఇంకా సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ సహా అందరికీ థాంక్స్. హర్షవర్ధన్ సంగీతం ఎలా ఇస్తారోనని అనుకున్నాను. త్వరలో 'డెవిల్ 2' కూడా ఉంటుంది. కారైకుడిలో 'డెవిల్' షూట్ చేస్తున్నప్పుడు శ్రీకాంత్ 'డెవిల్ 2' ఐడియా చెప్పారు. నాకు బాగా నచ్చిందని అన్నారు.

# సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

## ములుగు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

### పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. ములుగు జిల్లా సమీపంలోని బండారు పల్లి గ్రామంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం గిరిజన భవన్ లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం చేసే విధంగా క్షేత్ర, మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బాలికలు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంచనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. అదేవిధంగా ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరుగుతోందన్నారు.



### ప్రజల స్థితిగతులు తెలుసు..

ములుగు జిల్లాలోని ప్రజల స్థితిగతులు తనకు తెలుసని, అందుకు అనుగుణంగా సర్వతో ముఖాభివృద్ధి కొరకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి మనం పాటుపడితే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. గోవిందరావుపెట్ మండలంలో కూడా మంత్రి పర్యటించి గ్రామాల అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్ తో పాటు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్, మండల, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచన



**వరంగల్ వాయిస్, జనగామ :** రైస్ మిల్లర్లకు 2022-23 సంవత్సరం వానాకాలం, యాసంగికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయని యజమానులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డీఎస్ చౌహాన్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలు, మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్ష్యాలు పూర్తి చేయుని సంబంధిత మిల్లుల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు, రెవెన్యూ ) పర్మర్ పింకేశ్ కుమార్, సుహాసిని, డీసీఎస్ఓ ఎం.రోజారాణి, డీఎం సివిల్ సప్లై టీఎన్ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తిలో ప్రజా పాలన పరిశీలన..

పాలకుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ శివలింగయ్య క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుసుమ జయప్రకాశ్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా మల్లంపల్లిలో ఇటీవల మృతి చెందిన ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ సోదరుడు కుసుమ జయప్రకాశ్ చిత్రపటానికి జర్నలిస్టులు ఘనంగా నివాళు లర్పించారు. శనివారం జయప్రకాశ్ దశదిన కర్మకు హాజరైన జర్నలిస్టులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, టీయూడబ్ల్యూజే-ఐజేయూ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, వల్లాల వెంకటరమణ, సీనియర్ జర్నలిస్టులు పిన్నింటి గోపాల్, మాదం రజినీకుమార్, కంకణాల సంతోష్, గజ్జి రమేష్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు సహకరించండి

## అమ్మవారిపేట సమ్మక్క, సారమ్మ జాతర కమిటీ విజ్ఞప్తి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అమ్మవారిపేట సమ్మక్క, సారమ్మ జాతర విజయవంతానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక శాసన సభ్యుడు కె.నాగరాజు తమవంతు సహాయ సహకారాలు అందించాలని జాతర కమిటీ విజ్ఞప్తి చేసింది. శనివారం ఉర్సు నాగేంద్ర స్వామి దేవాలయంలో కార్యనిర్వహణాధికారి కమల, జాతర చైర్మన్ కొడూరి భిక్షపతి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు కావాల్సిన నిధులు, వసతులపై చర్చించారు. జాతర ప్రారంభమై 23 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జాతర ఆర్గనైజర్ దాసి రాందేవ్, కోశాధికారి బైరి నాగరాజు, బైరి హరినాథ్, పి.స్వామి, ఎ.కుమారస్వామి, ఎ.రాంమూర్తి, బి.వీరేశం, డి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్లు చెల్లించండి

## డబ్బు అదా చేసుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, క్రైం :** వాహనదారులు గడువులోపు పెండింగ్ ఈ-చలాన్లు చెల్లించి డబ్బు అదా చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. ఈ-చలన్ లపై రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించడంతో పోలీసులు రూపొందించిన సోషల్ మీడియా ప్రచారాన్ని శనివారం వరంగల్ జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు డిస్ట్రిక్ట్ న్యాయ సేవ విభాగం చైర్‌పర్సన్స్ ఎం.కృష్ణమూర్తి, రాధాదేవి, హనుమకొండ, వరంగల్ జిల్లా సినియర్ సివిల్ న్యాయమూర్తి, డీఎల్ ఎస్ ఎ కార్యదర్శులు జె.ఉపెందర్ రావు, ఎం.సాయికుమార్‌తో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ-చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనదారులు ప్రభుత్వం ప్రకటించిన ఈ రాయితీని వినియోగించుకొని పెద్ద మొత్తంలో డబ్బు అదా చేసుకోవాలని, ద్విచక్రవాహనం, ఆటోవాహనాలకు 80శాతం రాయితీ ఇస్తుండగా, కార్లు, భారీ వాహనలపై 60శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం రాయితీ ఇవ్వనున్నట్లుగా పోలీస్ కమిషనర్ తెలియ జేసారు. ఈ రాయితీలను జనవరి పదో తేదీ వరకు మీ సేవ కేంద్రం, పేటీఎం, టీఎస్ ఆన్‌లైన ద్వారా చెల్లింపులు చేయవచ్చని, వాహనదారుల సౌకర్యార్థం హనుకొండ అదాలత్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, సీసీఆర్‌బీ ఏసీపీ కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు సుజాత, సీతారెడ్డి, వెంకన్న, సుబేదారి ఇన్స్‌స్పెక్టర్ షూకుర్ పాల్గొన్నారు.

# ఎంపీ బరిలో మందకృష్ణ మాదిగ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ లోక్ సభ స్థానం నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బరిలో దించాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలిస్తోంది. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఆయన మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. అదే విధంగా ఎస్సీ వర్గీకరణకు బీజేపీ అను కూలమని ప్రకటించిన తర్వాత మందకృష్ణ కాషాయం పార్టీతో ఫ్రెండ్లీగా ఉంటున్నారు. అయితే మందకృష్ణకు టికెట్ కేటాయిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. అయితే ఇదే స్థానాన్ని మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్, బీజేపీ సీనియర్ నేత చింతా సాంబమూర్తి కూడా ఆశిస్తు న్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com